క్లుప్తంగా

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

చింతూరు: స్థానిక శబరినది ఒడ్డున ఉన్న కనకదుర్గమ్మ ఆలయ 25వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తు అమ్మవారి విగ్రహానికి, రావిచెట్టుకి, ఉత్సవమూర్తికి శబరినదీ జలాలతో సహస్ర ఘటాభిషేకం చేశారు. మధ్యాహ్నం చండీహోమం, పూర్ణాహుతితో పాటు మహా అన్నారాధన కార్యక్రమం జరిగింది. నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

చలివేంద్రం ప్రారంభం



చింతూరులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ముస్లిం పెద్దలు

చింతూరు: వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ముస్లిం సోదరులు స్థానిక మెయిన్ రోడ్ సెంటర్‌లో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా చింతూరుకు వచ్చే ప్రజలతో పాటు ప్రయాణికులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, వారి దాహార్తి తీర్చేందుకు కూలింగ్ వాటర్ సౌకర్యం కల్పించినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. మసీదు ఇమాం ఎజాజ్ అహ్మద్, మహమ్మద్ జిక్రియా, మహమ్మద్ జవహర్, షేక్ సుభానీ, మహమ్మద్ అయ్యూబ్‌అలీ, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

గోతిలో పడి పశువుల మృతి



మృతి చెందిన ఎద్దులను పరిశీలిస్తున్న సర్పంచ్ ముత్యాలమ్మ, స్థానికులు

కొయ్యూరు: మొబైల్ టవర్ల కేబుళ్ల ఏర్పాటుకు తీసిన గోతులను పూడ్చకపోవడంతో వాటిలో పడి పశువులు మరణిస్తున్నాయి. బూదరాళ్ల పంచాయతీ కన్నవరంలో ఆదివారం స్థానిక రైతులకు చెందిన రెండు దుక్కిటెద్దులు ఆ గోతుల్లో పడి మరణించాయి. గోతిలో పడి ప్రాణాలు మృతి చెందాయని రైతులు మర్రి కోటేశ్వరరావు, పాంగి మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో ఎద్దు ఖరీదు రూ.30 వేలు ఉంటుందని పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్ గోతులను పూడ్చకుండా వదిలేయడంతో ఈ ఘటన జరిగిందని, పరిహారం అందించాలని వారు కోరారు. సంఘటన స్థలాన్ని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు సభ్యుడు సంజీవ్ పరిశీలించారు. ఇప్పటికైనా గోతులను త్వరితగతిన పూడ్చాలన్నారు.

చెరువు పనులు ప్రారంభం



చెరువు పనులను ప్రారంభించిన సర్పంచ్ రాజు

సీలేరు: జీకే వీధి మండలం దారకొండ పంచాయతీ దబ్బకోటలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న చెరువు పనులను సర్పంచ్ నడిగొట్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సర్పంచ్ రాజు , వార్డు సభ్యులు పోతురాజు, జగన్నాథం, మాజీ వార్డు సభ్యులు రాజులమ్మ, నాయకులు మల్లుదొర పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్

వీఆర్ పురం: వీఆర్ పురం మండల వ్యాప్తంగా మూడు రోజుల కాలవ్యవధిలో 91.58 శాతం పింఛన్ ప్రక్రియ పూర్తయినట్లు ఎంపీడీవో ఆర్. ఫణీంద్రరెడ్డి ఆదివారం తెలిపారు. మండలంలో వివిధ రకాల పింఛన్ దారులు మొత్తం 3777 మందికి రూ. 1.13 కోట్ల పింఛన్ నగదు అందించినట్లు పేర్కొన్నారు. అర్హులందరికీ పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 3459 మంది పింఛన్ నగదు అందజేశారన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

- పల్స్‌పోలియో విజయవంతం
- చిన్నారుల ఆరోగ్యంపై సూచనలు



అనంతగిరిలో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి



గంపరాయిలో చిన్నారులకు పోలియో చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ వరహాలమ్మ తదితరులు



జి.మాడుగులలో పిల్లలకు పోలియో మందు వేస్తున్న సీఐ రమేష్



కోరుకొండలో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న సర్పంచ్ రమేష్ నాయుడు



లాగరాయిలో పోలియో చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి



మోతుగూడెంలో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న సర్పంచ్ సీత



ఎటపాకలో పోలియో చుక్కల మందు వేస్తున్న జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ప్రశాంత్



వై.రామవరంలో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న సర్పంచ్ బాలురెడ్డి



కూనవరంలో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న డాక్టర్ రాజీవ్



సీలేరులో పిల్లలకు పోలియో చుక్కల మందు వేస్తున్న వైద్యాధికారి మస్తాన్



పెదవలసలో చిన్నారులకు పోలియో చుక్కల మందు వేస్తున్న డాక్టర్ కోమలి

అనంతగిరి: అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. గ్రామాల్లో బస్టాండ్‌లు, ప్రధాన కూడళ్లు, సీహెచ్‌సీ, పీహెచ్‌సీ తదితర కేంద్రాల్లో పోలియో చుక్కలు వేసేందుకు తాత్కాలిక కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటల నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు తదితరులు మాట్లాడుతూ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారిని తరిమివేసి, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. మరో రెండు రోజుల పాటు పోలియో చుక్కలు వేసే ప్రక్రియ సాగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. సర్పంచ్ అప్పారావు, కన్వీనర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు:మండలంలోని గంపరాయిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ, వైద్యాధికారి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. పెదబయలు పీహెచ్‌సీ పరిధిలో 3730 మంది చిన్నారులకు గాను 3656 మందికి 98.7 శాతం పిల్లలకు చుక్కల మందు వేశామని, గోమంగి పీహెచ్‌సీ పరిధిలో 3086 చిన్నారులకు గాను 3096 మందికి చుక్కల మందు వేసినట్టు వైద్యాధికారి నిఖిల్ చెప్పారు.

జి.మాడుగుల: మండలంలో పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో సీఐ రమేష్, సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీటీసీ చిన్నారావు. వైద్యాధికారులు డాక్టర్ శశికాంత్, డాక్టర్ రవిచంద్రశేఖర్, డాక్టర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగుల పీహెచ్‌సీ పరిధిలో 4424 మంది చిన్నారులకు గాను 4419 మందికి, గెమ్మెలి పీహెచ్‌సీ పరిధిలో 3095 మందికి గాను 2997 చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు చెప్పారు.

చింతపల్లిరూరల్: మండలంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర రమేష్, వైద్యులు జగదీష్, శివప్రసాద్, ఎంపీహెచ్‌వో బుల్లిబాబు, ఎంఎల్‌హెచ్‌వో లక్ష్మీ,వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి కె.కోమలి, సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ, హెల్త్ ఎగ్జిక్యూటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్.వి.నగర్, జెర్రిల, సప్పర్ల, జీకే వీధి ఆరోగ్య కేంద్రాల పరిధిలో 90 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు చెప్పారు.

సీలేరు: సీలేరులో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మస్తాన్, డి.సౌమ్య, ఎంపీటీసీ సాంబమూర్తి, ఉప సర్పంచ్ వల్లీ ప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో జోజిబాబు తదితరులు పాల్గొన్నారు. సీలేరు పరిధిలో 105 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు చెప్పారు.

గంగవరం : మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరదొర, జెడ్పీటీసీ బేబీరత్నం, సర్పంచ్‌లు తమ్మన్నదొర, అక్కమ్మ, వైస్ ఎంపీపీలు కుంజం గంగాదేవి, కె.రామతులసి, వైద్యాధికారులు డాక్టర్ భావన, డాక్టర్ సాయిరతన్ , ఏడీఎంహెచ్‌వో ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ హేమంత్, డాక్టర్లు సునీల్‌కుమార్, రాజీవ్, వైద్యాధికారి శ్రీనివాసదొర, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. 1546 మంది చిన్నారులకు గాను 1517 మందికి పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు చెప్పారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ యామిని ప్రియ, సీహెచ్‌ఓ కృపాచార్యులు, ఎంపీహెచ్‌ఎస్.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. జడ్డంగి పీహెచ్‌సీ పరిధిలో 1461 మంది చిన్నారులకు గాను 1438 మందికి (98.4 శాతం), లాగరాయి పీహెచ్‌సీ పరిధిలో 649 మంది చిన్నారులకు గాను 545 మందికి (84 శాతం), రాజవొమ్మంగి పీహెచ్‌సీ పరిధిలో 1337 మందికి గాను 1320 మంది పిల్లలకు (98.7 శాతం) పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు చెప్పారు.

వై.రామవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పల్లాల బాలురెడ్డి, వైద్యాధికారి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. మండలంలో 90శాతం చిన్నారులకు చుక్కల మందు వేసినట్టు అధికారులు చెప్పారు.

దేవీపట్నం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, డాక్టర్లు డేవిడ్, మూర్త జావలీ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.ఇందుకూరుపేటలో 1235 మందికి, దేవీపట్నంలో 1173, కొండమొదలులో 267 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు తెలిపారు.

మోతుగూడెం: మోతుగూడెంలో సర్పంచ్ ఆకేటి సీత పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, డాక్టర్ హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గొర్లె అనిల్‌ప్రసాద్(బాబి), ఉప సర్పంచ్ బొడ్డేటి వీరాబాబు, బలుసుమిల్లి వెంకట్రావు, బొడ్డేటి గంగరాజు, గడుతూరి కిషోర్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: చింతూరు డివిజన్‌లో 98 శాతం మేర పోలియో చుక్కలు వేయడం జరిగినట్టు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పుల్లయ్య తెలిపారు. 0 నుండి 5 ఏళ్లలోపు 13,537 మంది పిల్లలకు గాను 13,317 మందికి పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు.

వీఆర్ పురం: మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, వైద్యాధికారులు అనీల్‌కుమార్, రోజా తదితరులు పాల్గొన్నారు. రేఖపల్లి పీహెచ్‌సీ పరిధిలో 1558మంది పిల్లలకు, జీడిగుప్ప పీహెచ్‌సీ పరిధిలో 669 మందికి చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు చెప్పారు.

ఎటపాక: మండలంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య, వైద్యులు ప్రత్యూష్, విష్ణు ప్రియ,దేవినాగ్, శ్రీదేవి, గౌతమి, సచివాలయాల మండల కన్వీనర్ గోసు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 4242 చిన్నారులకు గాను 4353 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు చెప్పారు.



ఇందుకూరుపేటలో పల్స్ పోలియోలో ప్రజాప్రతినిధులు, వైద్యులు, తదితరులు



మారేడుమిల్లిలో పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యులు, తదితరులు



బాసవాగులో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య



రేఖపల్లిలో పోలియో చుక్కల మందు వేస్తున్న మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు



గంగవరంలో పోలియో చుక్కల మందు వేస్తున్న జెడ్పీటీసీ బేబీరత్నం

సిద్ధం సభకు తరలివెళ్లిన నాయకులు



అరకు సిద్ధం సభకు బయలుదేరి వెళ్తున్న పార్టీ నాయకులు

పెదబయలు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు అరకులోయలో నిర్వహించిన సిద్ధం మహాసభకు పెదబయలు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వంతాల ఆనందరావు ఆధ్వర్యంలో 23 పంచాయతీల నుంచి పార్టీ నాయకులు తరలివెళ్లారు. రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, డిప్యూటీ రీజనల్ కో–ఆర్డినేటర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరైన ఈ సభకు వేలాదిగా వాహనాల్లో వెళ్లినట్టు ఆనందరావు చెప్పారు. సిద్ధం సభకు ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారథులు, సచివాలయ కో–ఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రోడ్‌షోపై విస్తృత ప్రచారం



చొక్కనపల్లి లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వీఆర్ పురం: మండలంలో ఈనెల 6న నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ రోడ్ షోను విజయవంతం చేయాలని పార్టీ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు చెప్పారు. శ్రీరామగిరి పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ షో కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌లు పాల్గొంటారని , వీఆర్ పురంలో మధ్యాహ్నం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, నాయకులు రాజు, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అడవిరాజులబాబు పండగ



రాజవొమ్మంగి శివారులో రాజులబాబుల పండుగలో పాల్గొన్న గ్రామస్తులు

రాజవొమ్మంగి: మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆదివారం అడవిరాజులబాబు పండుగ ఘనంగా నిర్వహించారు. వేకువజామున రైతులు సమీప అడవులు, తోటలు, పాలాలకు వెళ్లి అక్కడ ఉన్న పెద్ద వృక్షం వద్ద పరిసరాలు శుభ్రం చేసి రాజులబాబును విగ్రహాన్ని ప్రతిష్ఠించి, పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. నిత్యం వ్యవసాయ పనులు, అడవి పనుల్లో ఉండే తమను కాపాడాలి కోరుతూ పండ్లు, కొబ్బరికాయలు, పూలు, దీప దూపాలతో అడవిరాజులబాబుకు పూజలు చేశారు. అనంతరం అక్కడే వంటలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు. దీనితో ఏ గ్రామంలో చూసినా సందడి నెలకొంది. మహాశివరాత్రికి ముందు ఏటా మన్య ప్రాంతంలో ఈ పండుగను జరుపుకోవడం విశేషం.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



ఆలయ కమిటీకి విరాళం ఇస్తున్న భక్తులు

సీలేరు: దారకొండ ఘాట్‌రోడ్డులో కొలువైన దారాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి దేవదాయశాఖ రూ.50 లక్షలు మంజూరు చేయగా పనులు ప్రారంభించినట్టు ఈవో సాంబశివ రావు తెలిపారు. ఆలయ నిర్మాణ పనులను విశాఖకు చెందిన నాయుడు టెండర్ ద్వారా దక్కించుకున్నారని, తునికి చెందిన సిద్ధాంతి ప్రసాద్ పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయన్నారు. అనపర్తికి చెందిన అమ్మవారి భక్తులు ఆలయ నిర్మాణానికి కొంత విరాళాన్ని అందజేశారు. జీకే వీధి సీఐలు అశోక్‌కుమార్ , సత్యనారాయణ, తునికి చెందిన దారేషు, రాంబాబు, రెడ్డి రామరావు, నాగేశ్వరరావు,విష్ణుమూర్తి, గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన

అడ్డతీగల: మండల కేంద్రంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఎల్లవరంలోని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 2 గంటలకు అడ్డతీగలలోని 1, 2 గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలను వారు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం అనిగేరు, డొక్కపాలెం, అడ్డతీగలలోని సీతారామరాజు కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని, పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు పాల్గొవాలని కోరారు.

'కొత్తపల్లి గీతకు ఎంపీ సీటు ఇస్తే ప్రతిఘటిస్తాం'

రాజవొమ్మంగి: అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత నిజమైన గిరిజనరాలు కాదని, ఆమెకు 2024 ఎన్నికల్లో బీజేపీ తరపున అరకు ఎంపీ సీటు కేటాయిస్తే గిరిజనుల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని గిరిజన సంఘం మండల కార్యదర్శి కోండ్ల రాజుబాబు హెచ్చరించారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తు, గిరిజనులను, ఏజెన్సీ అభివృద్ధిని విస్మరించిన కొత్తపల్లి గీతకు ఏ ప్రాతిపదికన సీటు కేటాయించనున్నారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఎస్టీ అభ్యర్థులకు సీట్లు కేటాయించాలన్నారు. ఇందుకు మద్దతు తెలిపే పార్టీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని రాజుబాబు పిలుపునిచ్చారు. పొత్తూరి రాంబాబు, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు ర్యాలీ

రంపచోడవరం: రంపచోడవరం ఐటీడీఏ ఎదుట సోమవారం నిర్వహించే ర్యాలీకి ఆదివాసీలు తరలి రావాలని ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ తెలిపారు. జీవో 3 పునరుద్ధరించేందుకు డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు.

చురుగ్గా రోడ్డు పనులు



పనులు పర్యవేక్షిస్తున్న ప్రజాప్రతినిధులు

సాక్షి,పాడేరు: మండలంలోని ఇరాడాపల్లి పంచాయతీ ఈ–కొత్తూరుకు వెళ్లే రోడ్డులో గత వర్షాలకు కోతకు గురైన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు పనులను చేపట్టారు. పంచాయతీ నిధులతో రోడ్డు చదును పనులను చేపట్టారు. పనులను సర్పంచ్ గల్లెల అశ్విజ, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బమ్మ, వార్డు సభ్యుడు రామలింగం పర్యవేక్షించారు.

మోదమ్మకు ప్రత్యేక పూజలు



మోదకొండమ్మతల్లికి పూజలు చేస్తున్న భక్తులు

సాక్షి,పాడేరు: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం పాడేరులోని మోదకొండమ్మతల్లి దర్శనానికి మైదాన ప్రాంత భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు మోదమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ భక్తులకు ఉచిత ప్రసాదాలను పంపిణీ చేసింది. పాడేరు ఘాట్‌లోని మోదకొండమ్మతల్లి పాదాలు గుడికి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులను తీర్చుకున్నారు.

జగనన్న సుపరిపాలన దేశానికే ఆదర్శం



కూనవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



రోడ్‌షోకు తరలివచ్చిన ప్రజలు

- ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్
- రోడ్‌షోకు విశేష ఆదరణ

కూనవరం: గత ప్రభుత్వాలకు భిన్నంగా, పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌లు అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కార దిశగా అడుగులు ముందుకేస్తూ జగనన్న పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఆదివారం మండల కేంద్రం నుంచి ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ వాహన యాత్ర(రోడ్డు షో)కు విశేష ఆదరణ వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో చిరునవ్వులు, సుఖసంతోషాలు వెలగాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలుచేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా, పారదర్శకంగా పథకాలను జగనన్న ప్రభుత్వం అందిస్తోందన్నారు. జగనన్న సుపరిపాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.వివిధ పథకాల ద్వారా కూనవరం పంచాయతీలో ప్రభుత్వం రూ. 16 కోట్లు లబ్ధి చేకూర్చిందని, రూ.4 కోట్లకు పైగా అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. మండల వ్యాప్తంగా రూ.130 కోట్ల మేర ప్రభుత్వం పేదల కోసం ఖర్చుచేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ప్రజల కోసం ఒక్క పథకం అమలుచేసిన దాఖలాలు లేవని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి పేదలు కావాలి, వారి అభ్యున్నతి కావాలి.. కాని చంద్రబాబుకు పెత్తందారులు కావాలి..పేదల గురించి ఆలోచనే లేదు..అధికారం కావాలి... ఇది చంద్రబాబు కుట్రరాజకీయమన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఆకాంక్షించే వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి, ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్‌రావు, అరవా వెంకట రామారావు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ గుజ్జాబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎస్.కొండలరావు, ఎండోమెంట్ కమిటీ చైర్మెన్ సీహెచ్ హరనాథ్, నాయకులు ఎస్.పాపారావు, దివాకర్, భరతమూర్తి, మోహన్‌రావు, మహిళా ఉపాధ్యక్షురాలు కె.సునీత, వి.శ్రీను, ఎస్.వెంకన్న, పి.ప్రసాద్ పాల్గొన్నారు.